GITAM UNIVERSITY
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM • HYDERABAD • BENGALURU

# గీతం విశ్వవిద్యాలయం
## విశాఖపట్నం

# యువతలో గాంధి వంటి నాయకత్వ లక్షణాలు అవసరం

## గీతం మేనేజ్‌మెంట్ తరగతుల ప్రారంభ సభలో సురేష్ రాయుడు

పరిమితమైన వనరులను ఉపయోగించుకుంటూ ప్రతికూల పరిస్థితులను అధిగమించి ఎదిగే విధంగా నాయకత్వ లక్షణాలను యువత పెంపొందించుకోవాలని శ్రీనివాస హేచరీస్ వైస్-ఛైర్మన్ సి.సురేష్ రాయుడు పిలుపునిచ్చారు. గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఎమ్‌బిఎ, బిబిఎ, బికామ్ తదితర మేనేజ్‌మెంట్ కోర్సుల 2017 బ్యాచ్ తరగతులను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శనివారం తేది: 22-07-2017 న ప్రారంభించారు. నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి సత్య మార్గంలో ప్రయాణించి ప్రపంచ దేశాలను ఆకట్టుకున్న గాంధి మహాత్ముని సాధారణ జీవితం, నాయకత్వ లక్షణాలు యువతకు ఆదర్శం కావాలన్నారు. అందుబాటులో ఉన్న అవకాశాలను సరియైన విధంగా ఉపయోగించుకునే సత్తా నేటి తరానికి అవసరం అన్నారు. సమాచార సాంకేతిక రంగం అందుబాటులో ఉన్న ప్రస్తుత కాలంలో యువత వేగంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని అయితే కష్టపడే తత్వం అవసరమన్నారు. విమర్శలను వాస్తవిక దృష్టితో స్వీకరించి సరిదిద్దుకోవడం, లక్ష్యసాధనకు అంకితభావంతో కృషి చేయడం ఎమ్‌బిఎ వంటి వృత్తి విద్యలకు రాణింపునిస్తుందని సూచించారు. విజయాలను, పరాజయాలను సమానంగా స్వీకిరస్తూ ఎదగాలని కోరారు.

కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ కోర్సు అభ్యసించే విద్యార్థులు దేశంలోని కార్పొరేట్ రంగంలో వస్తున్న మార్పులను అవగాహన చేసుకోవాలని, భవిష్య అవసరాలకు తగిన విధంగా తమని తాము మలచుకోవాలన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా మాట్లాడుతూ గీతం విశ్వవిద్యాలయం ఎమ్‌బిఎ కోర్సులకు వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు ప్రవేశం పొందారని, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కోర్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు సీనియర్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

**తేది: 22-07-2017,**

**విశాఖపట్నం.**

**ఎన్.వి.నరసింహం**

**పత్రికా సంబంధాల అధికారి**